www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 25 జనవరి 2023

5

తూర్పుగోదావరి



కనువిందు చేస్తున్న కడియం నర్సరీలు

ప్రజాశక్తి-కడియం

సంక్రాంతి వెళ్లి వారం అవుతున్నా కడియం నర్సరీల్లో ఆ సందడి ఇంకా కొనసాగుతోంది. సందర్శకుల కోసం నర్సరీల నిర్వాహకులు మొక్కలు, పూలతో ఏర్పాటు చేసిన కూర్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని తిలకించేందుకు సందర్శకులు ఇంకా వస్తూనే ఉన్నారు. కొన్ని రకాల సీజనల్ మొక్కలు కనుమరుగయ్యే సమయం దగ్గర పడుతున్నప్పటికీ మంచు అధికంగా ఉండటం వల్ల వాటి అందాలను అరబోస్తూనే ఉన్నాయి.



పారదర్శకంగా భూముల రీసర్వే

సిఎం ప్రధాన సలహాదారు అజయ్ కల్లాం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

పారదర్శకంగా భూముల రీ సర్వేను నిర్వహించాలని సిఎం ప్రధాన సలహాదారు అజయ్ కల్లాం అన్నారు. భూముల రీ సర్వే పురోగతి భవిష్యత్తు కార్యాచరణపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లా కలెక్టర్లు, జెసిలు, సర్వే, రెవెన్యూ, సచివాలయ అధికారులు, స్పెషల్ సిఎస్ పి.సాయిప్రసాద్, సిసిఎల్ఎ కమిషనర్ సిద్ధార్థ జైన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కల్లాం మాట్లాడుతూ భూముల సమగ్ర రీసర్వే ప్రక్రియలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం అన్నారు. భూముల రీ సర్వే ప్రక్రియలో నిర్ధిష్ట కాలపరిమితిలో ఫేజ్ విధానంలో 2 వేల గ్రామాలు చొప్పున రీ సర్వే పనులను చేపట్టి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 2 వేల గ్రామాల్లో సర్వే పూర్తి అయ్యిందన్నారు. వీటికి సంబంధించి జగనన్న భూహక్కు పత్రాలను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఫేజ్ -2 విధానంలో మరో 2 వేల గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి వచ్చే అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కారం చేయాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిష్కారం సమయంలో రికార్డులు పరిశీలన కాకుండా వాస్తవ భూ యజమానులతో వాస్తవ స్థితిని నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఇందుకోసం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని ఆదేశించారు. 2023 డిసెంబరు నాటికి రీసర్వే పనులను పూర్తి చేసి భూయజమానులకు భరోసా కల్పించేలా భూహక్కు పత్రాలను అందించాలన్నారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో సిలిల్ తగాదాలు కూడా ఉత్పన్నమయ్యే అవకాశం లేదని ఆయన తెలిపారు.

సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రీసర్వే సమయంలో సమగ్రంగా రికార్డులను తనిఖీ చేయాలన్నారు. క్షేత్రస్థాయి తనిఖీల సందర్భంలో పర్యవేక్షణా భాద్యతలను



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం ప్రధాన సలహాదారు అజయ్‌కల్లాం

నిబద్ధతతో పాటించాలన్నారు. పర్యవేక్షణ సమయంలో ఎటువంటి అలసత్వం చూపరాదన్నారు. సిసిఎల్ఎ కమిషనర్ సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ మరింత త్వరితగతిన రీ సర్వే పూర్తి చేసేందుకు అధికారులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొనే దిశలో టెలికాన్ఫరెన్స్ పరికరాలను సర్వే శాఖ ద్వారా అందించామన్నారు.

తూర్పుగొదావరి జిల్లా కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్‌లు జిల్లాలో జరుగుతున్న రీసర్వే వివరాలను వెల్లడించారు. జిల్లాలో 272 గ్రామ పంచాయతీల పరిధిలో 6,05,332 ఎకరాల విస్తీర్ణం ఉందని, పేజ్ -1 లో 44 గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసామన్నారు. ఇందులో భాగంగా 1,9865 జెబిహెచ్ పట్టాలకు 18,690 పంపిణీ చేశామన్నారు. మ్యూటేషన్‌కు సంబంధించి 2,768 అర్జీలకు, 2,300 పరిష్కరించామన్నారు. తప్పుగా నమోదైన ఖాతాకు సంబంధించి 1,967 వచ్చాయని వాటిని నూరు శాతం పరిష్కరించామన్నారు.

కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జెసి ఇలాక్కియా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో 413 గ్రామ పంచాయితీల పరిధిలో పేజ్ -1 లో 207 గ్రామాలకు గాను 128 గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తి చేశామన్నారు. 49,658 జెబిహెచ్ పట్టాలకు 46,223 పంపిణీ చేశామన్నారు. మ్యూటేషన్‌కు సంబంధించి 110 అర్జీలు పరిష్కరించామన్నారు. రీ సర్వేతదుపరి క్లరికల్ తప్పిదాలకు సంబంధించి 120 పాత సర్వే నెంబర్లలో తప్పులను పూర్తిగా పరిష్కరించామన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరు హిమాన్షుశుక్లా, జెసి జ్ఞాన్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో 121 హేబిటేషన్స్‌కు చెందిన గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేశామన్నారు. మ్యూటేషన్ కు సంబంధించి 62 అర్జీలు పరిష్కరించామన్నారు. రీ సర్వే తదుపరి క్లరికల్ తప్పిదాలకు సంబంధించి 65, పాత సర్వే నెంబర్లలో తప్పులను సరిదిద్దే ప్రక్రియలో వచ్చిన 66, భూమి కొలతలలో అసమతుల్యత(మిస్ మ్యాచ్) సంబంధించి వచ్చిన 66 అర్జీలను పరిష్కరించామన్నారు.

ఏలూరు కలెక్టరు వి.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 689 గ్రామ పంచాయితీల పరిధిలో పేజ్ -1 లో 80 గ్రామాలలో రీ సర్వే పనులు పూర్తి చేసామన్నారు. ఇందులో భాగంగా 24,506 జెబిహెచ్ పట్టాలకు 20,385 పంపిణీ చేశామన్నారు. మ్యూటేషన్ కు సంబంధించి 2836 అర్జీలు పరిష్కరించామన్నారు. రీ సర్వే తదుపరి క్లరికల్ తప్పిదాలకు సంబంధించి 526, పాత సర్వే నెంబర్లలో తప్పులను సరిదిద్దే ప్రక్రియలో వచ్చిన 161 వచ్చాయని వాటిని పరిష్కరించామన్నారు. భూమి కొలతలలో అసమతుల్యత(మిస్ మ్యాచ్) సంబంధించి వచ్చిన 323 అర్జీలను పరిష్కరించామన్నారు. సమావేశంలో నాలుగు జిల్లాల రెవెన్యూ సర్వే శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

ఆర్‌పిల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్‌పిల సమస్యలు పరిష్కరించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శ్రీరాంనగర్‌లోని సిఐటియు కార్యాలయంలో ఆర్‌పిల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ, కార్యదర్శి బి.పూర్ణిమరాజు మాట్లాడారు. ఆర్‌పిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రాజకీయ వేధింపులు పెరిగిపోయాయని తెలిపారు. అధికార పార్టీ సభలకు జనాన్ని తరలించాలని టార్గెట్లు విధించడం తగదన్నారు. సాంకేతిక కారణాల వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించాలని, వేతనంలో కోతలు అపాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలన్నారు. ఈ సమావేశంలో రేణుక, అనంతలక్ష్మి, మంగాదేవి, గౌషా, తిరుమల రాజేశ్వరి, రవణమ్మ, భాగ్యలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

వేమగిరిలో 20.59 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి జాతీయ రహదారి నుంచి విద్యుత్ కేంద్రానికి వెళ్లే రహదారి శివారున గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను కడియం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో దాడి చేసినట్లు కడియం సిఐ తిలక్ తెలిపారు. గంజాయి అమ్ముతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, మరో యువకుడు పరారీలో ఉన్నాడన్నారు. పట్టుబడిన వారిలో కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికికి చెందిన యార్లగడ్డ రాంబాబు(21), ఎస్.వెంకటేష్(18), మండలంలోని దుళ్ల గ్రామానికి చెందిన సాధనాల నాగదుర్గాప్రసాద్ ఉన్నారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. దర్యాప్తు జరుగుతుందన్నారు.



నిందితులను విచారిస్తున్న పోలీసులు

ఆర్‌పిఎల్ ట్రోఫీ, జెర్సీల ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మాజీ కార్పొరేటర్, వైసిపి నాయకులు అజ్జరపు వాసు ఆధ్వర్యంలో నిర్వహించే రాజమహేంద్రవరం ప్రీమియర్ లీగ్(ఆర్‌పిఎల్) ట్రోఫీ, జెర్సీలను మంగళవారం ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ ఇంజినీర్ల అసోసియేషన్ హాల్లో ఆర్‌పిఎల్ చైర్మన వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఎ రౌతు సూర్యప్రకాశరావు, ప్రముఖ వైద్యులు రౌతు పార్థసారథి, ప్రముఖ పారిశ్రామికవేత్త బివిఎన్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నక్కా శ్రీనగేష్, స్వర్ణాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఐపిఎల్ స్థాయిలో నగరంలో ఆర్‌పిఎల్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడారంగంలో యువతను ప్రోత్సహిస్తున్న అజ్జరపు వాసును అభినందించారు. ఈ టోర్నీలో దేశంలోని ఎనిమిది రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనడం రాజమహేంద్రవరం నగరానికే గర్వకారణమన్నారు. అనంతరం ఆర్‌పిఎల్ చైర్మన్ వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంచే శేఖర్‌బాబు మాట్లాడారు. మొత్తం 28 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో 96 మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో 40 రోజులపాటు మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని డాక్టర్ ప్రసాద్, ఎస్ఎస్.మాలొసింగ్, ఎల్‌ఐసి ఉద్యోగి కన్నారావు, గెడ్డం శ్రీను, అబ్బులు, బుజ్జి, గణేష్, దడాల త్రినాథ్, కుడిపూడి రమేష్ పాల్గొన్నారు.



జెర్సీలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్ఎ రౌతు సూర్యప్రకాశరావు తదితరులు

ముక్కామలలో 'పాలంబడి'

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో ముక్కామలలో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ మహేష్ మాట్లాడారు. వరిలో వచ్చే తెగుళ్లు, నివారణా పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల మేలైన ఉత్పత్తులు రావడమే కాకుండా సాగుపెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని, బుజ్జి, సత్యనారాయణ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - గోపాలపురం

నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లోనూ అభివద్ధి చెందాలని గోపాలపురం సొసైటీ చైర్మన్ కూసం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గోపాలపురం బిసి కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్లో అయ్యంకి రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. తన తండ్రి సొసైటీ మాజీ చైర్మన్ కూసం గాంధీరెడ్డి జ్ఞాపకార్థం నాయీ బ్రాహ్మణుల సంఘ అభివద్ధికి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. నాయీ బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని తలెఇపారు. అలాగే వైసిపి నాయకులు వింత అమరప్రసాద్‌రెడ్డి రూ.10 వేలు అందజేశారు. అయ్యంకి రవి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముల్లంగి శ్రీనివాసరెడ్డి, పోతుల అప్పిరెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జగత అరవలరాజు, ఉపాధ్యక్షులు అయ్యంకి గంగరాజు, జగతా రామకృష్ణ, తురాయి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బాలికల రక్షణ కోసం అవగాహనా ర్యాలీలు, సమావేశాలు, మానవహారాలు చేపట్టారు. **రాజమహేంద్రవరం**లోని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డేను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి హాజరై మాట్లాడారు. సమాజంలో బాలికలపై జరుగుతున్నా అరాచకాలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. విద్యతోపాటు క్రమశిక్షణ, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ బి.అనురాధసూర్యకుమారి మాట్లాడుతూ ఆత్మస్థయిర్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థినులకు స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు పిఎస్ఎస్ఎన్.దుర్గాప్రసాద్, చిన్నిబాబు, జెఆర్.రాగూర్, బి.జానకి తదితరులు పాల్గొన్నారు. ఆంగ్ల విభాగం వారిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్.కృష్ణ అభినందించారు. అలాగే సిఆర్‌పిఎఫ్ రాజమండ్రి కన్వీనర్ డాక్టర్ రమేష్ స్థానిక కడియం స్కూల్ పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు, అసమానత్వం,హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళల అవసరం గురించి అవగాహన పెంచడానికి, వివిధ రాజకీయ, కమ్యూనిటీ నాయకులు సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం అమ్మాయిలు గురించి ప్రజలకు చెప్పడం ప్రతి ఒక్కరి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో చింతాడ హరి రంగ, రాజారావు తదితరులు పాల్గొన్నారు. **పెరవలిలో** ఎస్సి కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిపి కె.సీతారాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. అనంతరం గ్రామంలో బాలికలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, మహిళాపోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగోలు సీతమ్మ, ఎంపిటిసి సభ్యులు రాపాక ప్రమీల, డివిజనల్ టిబి కన్వీనర్ ఆశాజ్యోతి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోషల్ యాక్టివిస్ట్ వి.ఆశాజ్యోతి ఆధ్వర్యంలో రుతుక్రమ పరిశుభ్రతపై కిశోరబాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.హిమజారెడ్డి, హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సహకారంతో శానిటరీ నాప్కిన్‌లను విద్యార్థినులకు అందించారు. అనంతరం ఆశాజ్యోతి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, ఎంపిటిసి సభ్యులు ప్రమీలకుమారి, సర్పంచ్ గంగోలుసీతమ్మ విద్యార్థినులు పాల్గొన్నారు, **దేవరపల్లి** మండలం గౌరీపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని హెచ్ఎం కె.నీరజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెల్ఫేర్ అసిస్టెంట్ జ్యోతి హాజరై మాట్లాడారు. బాలికలను కాపాడుకుందాం అంటూ విద్యార్థులతో నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ స్కూల్ హెచ్ఎం ఇ.ఉమాదేవి, ఉపాధ్యాయులు డి.తిరుమలఈశ్వరి, మహిళా పోలీస్ కృష్ణవేణి పాల్గొన్నారు. **గోపాలపురం** మండలంలో వాదాలగుంట, గోపాలపురం జడ్‌పి హెచ్ఎస్‌లో హెచ్ఎం సోమశేఖర్ అధ్యక్షతన విద్యార్థులకు కెరియర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ తాడేపల్లి మోహన్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ మండల అధ్యక్షులు బురెడ్డి వాసు, మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, సభ్యులు నెల్లి చంద్రశేఖర్, కుక్కల కీర్తి కుమార్, మల్లిపూడి సతీష్ పాల్గొన్నారు. **గోకవరం** పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది డిఆర్‌డిఎ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మేరీ కృప, శైలజ, భారతి, పవన్, రమణ ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి.ఇందిరారాణి, చంద్రమ్మ, రంజిని, ఎంపిఎం సునీత, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అబ్రహం పాల్గొన్నారు



కడియం స్కూల్ పిల్లలకు అవాగాహన కల్పిస్తున్న డాక్టర్ రమేష్



నేడు కడియం రానున్న కేంద్ర మంత్రి చౌహాన్

ప్రజాశక్తి-కడియం

కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవ్ సిన్హాచౌహాన్ బుధవారం కడియం మండల పరిషత్ కార్యాలయానికి రానున్నారని ఎంపిడిఒ కె.రత్నకుమారి తెలిపారు. వివిధ కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం అవుతారన్నారు. అలాగే కేంద్ర నిధులతో జరుగుతున్న పనులను పరిశీలిస్తారని తెలిపారు.

షటిల్‌లో సెక్రటరీ గోపన్నదొర ప్రతిభ

ప్రజాశక్తి- గోకవరం

రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ గ్రౌండ్స్‌లో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్‌లో గోకవరం మండలంలోని కామరాజుపేట పంచాయతీ కార్యదర్శి కె.గోపన్నదొర ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచారు. గోపన్న దొరను ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్.మూర్తి, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు అభినందించారు.

కాపు రిజర్వేషన్ల కోసం ఉద్యమం

ప్రజాశక్తి - సీతానగరం

కాపులకు రిజర్వేషన్ల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కాపుడాను రాష్ట్ర అధ్యక్షుడు పురంశెట్టి మంగారావు తెలిపారు. మంగళవారం ఇనగంటివారిపేటలో కాపునాడు మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాపునాడు మండల అధ్యక్షునిగా సత్యం రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. పలువురు పూలమాలలతో ఆయన్ని సత్కరించారు. అనంతరం మంగారావు మాట్లాడారు. కాపు రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర నాయకుల ఆదేశాలు మేరకు మండలంలో ఉన్న అన్ని కులాలను కలుపుకుని సామాజిక న్యాయం కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు జోగిరాజు, మాజీ అధ్యక్షుడు పిండి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు నల్ల నాగేశ్వరరావు, డాక్టర్ సత్యం రమేష్‌బాబు, బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

చిక్కాలలో కబడ్డీ సెలక్షన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం చిక్కాల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అంతర్ జిల్లాల సీనియర్ కబడ్డీ జట్టు సెలక్షన్స్, కోచింగ్ క్యాంపు మంగళవారం ప్రారంభమైంది. ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రంగారావు సందర్శించారు. మూడు రోజులు కోచింగ్ క్యాంపు పాల్గొనే క్రీడాకారులకు పి.ప్రసాద్, పెదపాటి పాండు, మిడతల గాంధీ, డి.శ్రీను సహకరించారు. ఎంపికైన జట్టు విశాఖపట్నం జిల్లా అనకాపల్లి వద్ద అంకంపాలెంలో జరిగే ఆంతర జిల్లా ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎంపికైన జట్టు పాల్గొంటుంది.

లోకేష్ యాత్ర జయప్రదం కోసం నెహ్రూ పూజలు

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని తంటికొండలో ఈనెల 27 నుంచి నారా లోకేష్ చేపట్టే యువ గళం పాదయాత్ర విజయవంతం కోసం మంగళవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తంటికొండలో శ్రీ వెంకటేశ్వర స్వామికి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తాను ఏ కార్యక్రమం మొదలు పెట్టినా తంటికొండ వెంకన్న ఆశీస్సులు తీసుకుంటానని తెలిపారు. లోకేష్ పాదయాత్రకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పూజలు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, పలు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తదితరులు

కార్టూ'నిజం'



వాటన్నింటికంటే గొప్ప...
జైల్ మేట్ మరి..!!!

ఎంఎల్ఎ బాలరాజుకు ఎంపీ భరత్ పరామర్శ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గుండెపోటుకు గురై స్థానిక సాయి హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజును ఎంపీ మార్గాని భరత్ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. సాయి ఆసుపత్రి వైద్యులతో ఎంపీ భరత్ మాట్లాడారు. ఎంఎల్ఎ బాలరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎకు గుండెలో స్టంట్ అమర్చినట్లు వైద్యులు తెలిపారు. ఎంపీ వెంట వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నాయకులు పోలు విజయలక్ష్మి, గుర్రం గౌతమ్ తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు గోరంట్ల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వేమగిరి తోట రాజీవ్‌నగర్ కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ఎంఎల్ఎ రూ.37 వేల ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందించారు. స్థానిక టిడిపి నాయకులు, ఎంఎల్ఎ వీటిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు వెలుగుబంటి నాని, టిడిపి బిసి సెల్ రాష్ట్ర నాయకులు సిహెచ్.శ్రీనివాస్, జి.కృష్ణ, జోగి చక్రవర్తి, ఈడుపుగంటి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల

కమిటీ హాల్ ప్రహరీకి ఎంపిపి నిధులు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్ ప్రహరీ నిర్మాణానికి నిధులు ఇచ్చామని ఎంపిపి కెవికె.దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రహరీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గిన గంగాధర్, నాయి బ్రాహ్మణ సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో విసిగిన ప్రజలు : వాసు


ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, టిడిపి పట్ల ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అన్నారు. 42వ డివిజన్ మున్సిపల్ కాలనీ పార్కు ప్రాంతానికి చెందిన రవి ఆధ్వర్యంలో 50 మంది చేరారు. ఆదిరెడ్డి వాసు, టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడారు. జగన్ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక అధిక సంఖ్యలో టిడిపిలో చేరుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం బేసరి చిన్ని నేతత్వంలో కర్రి రాజా మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు వారు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో యాళ్ల ప్రదీప్, మరుకుర్తి రవియాదవ్, కెవి.శ్రీనివాస్, వి.సత్యనారాయణ, జి.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో 'ఈ- వేస్ట్'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

లయన్స్ క్లబ్ పర్యావరణ పరిరక్షణకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాలపరిమితి పూర్తయిన గృహోపకరణాలను


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

వైసిపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం పెద్దాపురం మండలం ఉలిమేశ్వరంలో నిర్వహించిన 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' 'కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పన్నులు పెంచడం, ధరలు పెంచడం తప్ప అభివద్ధి శూన్యమన్నారు.పెట్రోల్, గ్యాస్, విద్యుత్, ఆర్టిసి ఛార్జీలతో పాటు నిత్యవసర సరుకుల ధరలన్నీ విపరీతంగా పెంచారన్నారు. ప్రజా సంక్షేమాన్ని, అభివద్ధిని దష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు, ఎలిశెట్టి నాని, పేకేటి దొరబాబు, మొయిళ్ల కృష్ణమూర్తి, తుమ్మల నాని, కంటి బోయిన వెంకటేశ్వరరావు, బుజ్జి, ఎగ్గాడ శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, చాగంటి గోపాలకృష్ణ, పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డిఒ రమణ

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

74వ గణతంత్ర దినోత్సవాల నేపథ్యంలో పోలీసు కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆర్డిఒ బివి.రమణ మంగళవారం పరిశీలించారు. ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో గ్యాలరీల అలంకరణ, స్టాల్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎఎస్పి సత్యనారాయణ, జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, మున్సిపల్ ఎస్ఇ సత్యకుమారి, అర్బన్ తహసీల్దార్ సీతాపతిరావు, రూరల్ తహశీల్దార్ మురార్జీ తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 26 నుండి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ బ్యానర్లు, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని పూర్తిగా నిషేధం అమలు జరుపుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 120 మైక్రాన్ల లోపు మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు, ఉపయోగించినా, అమ్మినా, నిల్వ చేసినా ఈ సరుకుల ఉత్పత్తి సంస్థలకు రూ.50 వేలు నుండి రూ లక్ష వరకు జరిమానా విధిస్తామన్నారు.


నాణేలను పరిశీలిస్తున్న విద్యార్థులు

పురాతన నాణేల ప్రదర్శన


ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సంస్కారభారతి ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక మధురానగర్‌లోని ప్రజా విద్యాలయంలో మంగళవారం పురాతన నాణేలు, కరెన్సీ నోట్ల ప్రదర్శన ఏర్పాటు చేశారు. అమలాపురం భూపయ్య అగ్రహారానికి చెందిన నాణేల సేకరణ కర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ సుమారు 300 సంవత్సరాల నుంచి 1947 వరకు చలామణిలో ఉన్న దేశవిదేశాల నాణేలు, నోట్లు ప్రదర్శనలో ఉంచారు. దీనితోపాటుగా సంస్కారభారతి తరపున గణతంత్ర వేడుకలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు దేశభక్తి గీతాలాపన, దేశభక్తుల చిత్రలేఖన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఆకొండి పవన్ కుమార్, ఆకొండి ఉష, ఆకొండి సూర్య, మహమ్మద్ హుస్సేన్, కరస్పాండెంట్ వక్కలంక రామకష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలోని శ్రీ శంగార వల్లభ స్వామి ఆలయంలో హుండీలను బుధవారం లెక్కించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన అధికారుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కింపు జరుపుతారన్నారు. పోలీసులు, ప్రజల సమక్షంలో లెక్కింపు జరుగుతోందన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చంటిబాబు

ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-గండేపల్లి

వైసిపి పాలనలో ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు గండేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ సంక్షేమం పథకాలు ప్రజలందరికీ పూర్తిగా అందాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతోందన్నారు. ఎవరికైనా సాంకేతిక లోపం వల్ల ఇబ్బంది పడుతుంటే ఈ గడపగడపకు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి అధికారులతో తక్షణమే పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొరబాబు, జాస్తి వసంత్, ఒబిన్ని వీరబాబు, తాళ్లూరి మధు కుమార్, దొమ్మ శ్రీను పాల్గొన్నారు.



రహదారి నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి-పిఠాపురం

అందరూ నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణాలు చేయాని డిఎస్పి పి.మురళీకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో సిఐ వైఎస్ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా మూడు మండలాలకు సంబంధించిన ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లతో, అసోసియేషన్ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళీకృష్ణారెడ్డి మాట్లాడారు. వ్యక్తిగత తప్పిదాల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, అవసరమైన మేరకే ఛార్జీలు వసూలు చేస్తూ తక్కువ మందితో ప్రయాణాలు సురక్షితంగా చేయాలన్నారు. ఆటో డ్రైవర్లు ముందు భాగములో ప్రయాణికులను కూర్చోబెట్టుకోవద్దని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించకూడదన్నారు. నియమాలను అతిక్రమిస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కేసుల నమోదుతో పాటు ఫైన్ వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ, రూరల్, గొల్లప్రోలు, కొత్తపల్లి ఎస్ఐలు, ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు అసోసియేషన్ల సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని ఉప్పలపాడులో రైతు భరోసా కేంద్రంలో మంగళవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక చోట్ల తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. రైతు భరోసా కేంద్రంలో కియోస్క్ మెషిన్ పనితీరును, ఇ క్రాప్ నమోదును, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖల ద్వారా రైతులకు అమలవుతున్న పథకాల అమలు తీరును పరిశీలించినట్టు చెప్పారు. ఈ తనిఖీల్లో డిఎస్పి పి.ముత్యాలనాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్లు సత్యకిషోర్, శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, తహశీల్దారు విజయ్ కుమార్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ధరల బాదుడుకు బ్రేకుల్లేవు..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్రంలో ధరల బాదుడుకు బ్రేకులేవని టిడిపి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అధ్యక్షులు వేమూరి ఆనంద సూర్య విమర్శించారు. వైసిపి దుర్మార్గపు పాలనలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ మన కాకినాడకు కార్యక్రమంలో భాగంగా 23వ డివిజన్‌లో నిర్వహిరంచిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబుతో కలిసి ఆయన పర్యటించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెండ్యాల భవాని మల్లిపూడి వీరు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస, హోతా రవికుమార్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, గుత్తుల రమణ పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసి ఏజెంట్స్ ప్రొటెక్షన్ డే

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్స్ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ డే మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రావుల మాధవరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఏజెంట్లకు పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ ఏజెంట్ దంగేటి సూర్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రావుల మాధవరావు మాట్లాడుతూ ఏజెంట్ల ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా ఉండాలని, ఏజెంట్లు సమస్యలు తీర్చేందుకు అసోసియేషన్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం బ్రాంచ్ కార్యదర్శి లోకారెడ్డి రామకష్ణ, చెల్లూరు ప్రసాద్, బిఎస్.ప్రకాష్‌రావు, పుడతా రామచంద్రరావు, పండు రాఘవులు, కెవి.సత్యనారాయణ, కేశనకుర్తి శేఖర్, ఆనాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆదిత్యలో జెఇఇ మెయిన్స్ పరీక్షలు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలల ప్రాంగణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జెఇఇ మెయిన్స్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, టెస్ట్ సెంటర్ అడ్మిన్‌గా ప్రొఫెసర్ ఎం.రాజబాబు వ్యవహరిస్తున్నారు. ఈ రోజు పరీక్షకు 115 మందికి గాను ఒక గైర్హాజర్ అయ్యారని రాజబాబు తెలిపారు. జాతీయ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దేశవ్యాప్తంగా నిర్వహించే జెఇఇ మెయిన్ తొలివిడత పరీక్షలు మంగళవారం ఉదయం ప్రారంభం అయ్యాయి.

వైద్య సిబ్బందికి అవార్డుల అందజేత

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి, ఏలేశ్వరం

ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బందికి కలెక్టర్ కృతికా శుక్లా మంగళవారం అవార్డులు అందజేశారు. కొత్తపల్లి పిహెచ్‌సిలో ఆశ వర్కర్ ఎం.జ్యోతికి కలెక్టర్ అవార్డు పొందిన జ్యోతిని కొత్తపల్లి వైద్యులు, సిబ్బంది అభినందించారు ఏలేశ్వరం అర్బన్ పిహెచ్‌సి ఎఎస్ఎం మర్రి చిన్నమ్ములుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. బాలిక శిశు సంరక్షణ, గర్భస్థ పిండ నిర్ధారణ చట్టంపై అవగాహన వంటి సేవలకు గాను ఈ అవార్డుకు అధికారులు చిన్నమ్ములను ఎంపిక చేశారు. కలెక్టర్ కృతికా శుక్లా ద్వారా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. అవార్డును అందించిన వారిలో డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ శాంతి ప్రభ, ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ పద్మ శశిధర్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పి సరిత ఉన్నారు. ఆమెను ఏలేశ్వరం వైద్యాధికారి భాస్కరరావు, సిహెచ్ఒ మాణిక్య కుమారి, ఎస్వి.రమణ, శివరత్నం, ఎఎన్ఎంలు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్‌బిఆర్.అంబేద్కర్‌కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మంగళవారం జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇవి..

ఫిట్స్ రావడంతో..

కపిలేశ్వరపురం కపిలేశ్వరపురం మండలంలోని మాచర-టేకి మార్గ మధ్యలో మంగళవారం ఫిట్స్ రావడంతో సైక్లిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై అంగర పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ఇవి.. అంగరకు చెందిన గుత్తుల శ్రీనివాస్ మంగళవారం ఉదయం తన అత్తావారి ఊరైన మాచర నుంచి అంగరకు సైకిల్‌పై వస్తున్నాడు. టేకి శివారులోని రేకుల చావిడి వద్దకు చేరుకున్నాకా ఉన్నట్టుండి ఫిట్స్ వచ్చాయి. పక్కనే ఉన్న పంట పొలంలో పడి మృతిచెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొని..

ఏలేశ్వరంప్రత్తిపాడు మండలం జాతీయ రహదారిపై పాదాలమ్మ గుడి వద్ద డివైడర్‌ను ఢీ కొట్టి బాలుడు మతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ప్రతిపాడు ఎస్ఐ కె.సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన మూరా కిషోర్ ద్విచక్ర వాహనంపై ప్రత్తిపాడు మండలం ధర్మవరం వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా డివైడర్ను ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం ప్రతిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

క్రేన్ టైర్ల కింద పడి

జగ్గంపేట క్రేన్ టైర్ల కింద పడి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. జగ్గంపేట ఎఎస్ఐ నూకరాజు తెలిపిన వివరాలు ఇవి.. గండేపల్లి మండలం తాళ్లూరుకు చెందిన సిద్ధబత్తుల అబ్బులు(42) ఎటిఎంలో డబ్బులు తీసుకునేందుకు జగ్గంపేట వెళ్లాడు. డబ్బులు తీసుకుని బైకుపై వస్తుండగా జగ్గంపేటలోని విక్టరీ బజార్ వద్ద క్రేన్ టైర్ల కిందపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు.

ఐసిడిఎస్ ఉద్యోగులపై దాడికి ఖండన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అన్నమయ్య జిల్లాలో ఐసిడిఎస్ ఉద్యోగులపై వైసిపి నాయకులు దాడిని ఖండిస్తూ ముమ్మిడివరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట మంగళవారం ఐసిడిఎస్ ఉద్యోగులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని ఐసిడిఎస్ సాధికారత అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఎఎస్.యువరాజు, వివేకానంద, తౌహీద్ బాషాలపై రాయచోటి ఎమ్ఎల్ఎ అనుచరులు దాడిని ఐసిడిఎస్ ఉద్యోగుల సంఘం ఖండించింది. ముమ్మిడివరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. దాడికి పాల్పడ్డ వైసిపి కన్వీనర్ పోలు సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అతని అనుచరులపై పోలీసులు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సిబ్బందికి రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. సుబ్బారాయుడు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ముమ్మిడివరం పర్యవేక్షకులు కెవివిఎస్‌టి.కుమారి, ఎం.విజయ గౌరి, సిహెచ్.వల్లవి, జివిఎస్ఎన్.దేవి, జె.మీనాక్షి, ఎల్‌వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రస్తుతం స్థానిక మండల తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జి.లక్ష్మీపతి ఉద్యోగోన్నతి పై పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దీంతో ప్రభుత్వం ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్తపేట మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జిడి.కిషోర్‌బాబును ఇన్‌ఛార్జి తహశీలార్‌గా నియమించడంతో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలలో భాగంగా రెవెన్యూ పరిధిలో ఉండే ప్రతి సమస్యను ఉన్నతాధికారులు, క్రింది స్థాయి ఉద్యోగుల సహాయ సహకారాలతో సత్వరమే పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బందితో పాటు ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు తమ్మన శ్రీనివాస్, గుణ్ణం రాంబాబు, సొసైటీ చైర్మన్ నెక్కంటి బుజ్జి తదితరులు అభినందనలు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ.పరదేశి, సిబ్బంది, ఎస్ఇబి అమలాపురం సిఐ తో కలసి మంగళవారం బట్లపాలెం బివిసి కాలేజ్ నందు డ్రగ్స్ అవేర్నెస్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పరదేశి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా యువత మేలుకో- భవితను మలుచుకో- డ్రగ్స్ ను వదులుకో అంటూ డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం అన్నారు.

కుండలేశ్వరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కాట్రేనికోన

కుండలేశ్వరంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి సభ్యులు నాగిడి నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపేట

విశాఖ ఉక్కు పరిశ్రమ ఉద్యమానికి మద్దతిస్తూ సిపిఐ, ఎఐటియుసి రాష్ట్రవ్యాప్త రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల వద్ద నిరసనలో భాగంగా కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ముందు నిరాహార దీక్షా శిబిరం నిర్వహించారు. మంగళవారం ఈ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా ఇంచార్జ్ డేగ ప్రభాకర్ ప్రారంభించారు. దీక్షల సిపిఐ కొత్తపేట నియోజకవర్గ వర్గ కన్వీనర్ కె.రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రవికుమార్, నియోజకవర్గ కన్వీనింగ్ కమిటీ సభ్యులుజె.ఏసురాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వి.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు పేర్కొన్నారు.

వెంకాయమ్మ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్


పరామర్శిస్తున్న దళిత నాయకులు

తాండ పల్లికి చెందిన సిపిఎం నాయకురాలు గుత్తుల వెంకయమ్మ కుటుంబ సభ్యులను దళిత నాయకులు మంగళవారం పరా మర్శించారు. వెంకాయమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం విదితమే. పలువురు మాట్లాడుతూ వెంకాయమ్మ 3 దశాబ్దాల నుంచి వ్యవసాయ రైతు కూలీ సంఘం నాయకురాలుగా కూలీల సమస్యల పైన పలు ఉద్యమాలు చేపట్టారని అన్నారు. తాండవపల్లి చింతలపూడి, గుడాల, రోళ్లపాలెం తదితర గ్రామాల్లో కూలీ ఉద్యమాలు చేపట్టారని వెంకాయమ్మ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి పట్ల దళిత నాయకులు మెండు రమేష్ బాబు, పరమట శరత్ బాబు,బొంతు రవికుమార్, కైరం సత్తిబాబు,కుంటే రాము తదితరులు సంతాపం తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండల పరిధిలోని చెయ్యేరు గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను మంగళవారం డ్వాక్రా బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పీడీ ఎస్.మధుసుధన్ పరిశీలించారు. చెయ్యేరు గ్రామంలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఉపాధిహామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట కాలువ పనులను జరిగే తీరును పరిశీలించారు. పనులను పరిశీలించి మస్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎపిఒ ఎస్.శ్యామ్ రాజ్, క్షేత్ర సహాయకులు, టిఎలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ యాప్‌పై సమీక్ష

ప్రజాశక్తి - ఆలమూరు

స్టే శక్తి భవనంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందికి ఎన్ఎంఎంఎస్ యాప్ వినియోగంపై ఎపిడి సత్యనారాయణ, ఎంపిడిఒ జాన్ లింకన్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఇంతవరకు జరిగిన, జరగబోయే పనులపై సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. వారు మాట్లాడుతూ ఉపాధి జాబ్ కార్డ్ కలిగిన వారందరికీ తప్పకుండా ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇంచార్జ్ ఎపిఒ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ ఇంచార్జ్ జెజె కామత్ రామచంద్రరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపేట

గ్రంథాలయాల వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం స్థానిక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి విఎల్ఎన్.సాయి వరప్రసాద్ రికార్డులను పరిశీలన చేశారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారి పి.వెంకటేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిథిలావస్థకు చేరిన లైబ్రరీకి భవనం నిర్మించాలని, కోనసీమ అభివద్ధి సాధన సమితి, రోటరీ క్లబ్ సభ్యులు కోరారు. పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.దీనిపై జిల్లా గ్రంథాలయాల కార్యదర్శి స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడు గట్టి రామారావు, సలహాదారు చామకూర నాగేశ్వరరావు, కోనసీమ అభివద్ధి సాధన సమితి సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -కొత్తపేట

స్థానిక మండల పరిషత్ నందు కొత్తపేట మండలంలోని జిల్లా పరిషత్ పాఠాశాలల్లోని టెన్త్ క్లాస్ విద్యార్థులకు జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్స్‌ను జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షుడు మార్గాన గంగాధర్ అందజేశారు. జెడ్‌పి నిధుల ద్వారా జగనన్న విద్యా భారతి మెటీరియల్స్‌ను అందజేసిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అమలాపురం రూరల్ సమనస మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల్లో ప్రిన్సిపల్ వైటిఎస్.రాజు అధ్యక్షతన టెన్త్ విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటీరియల్ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు, ఎంపిటిసి సభ్యుడు ఉడుము రామకృష్ణ ల అందజేశారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం ఎల్.రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టడీ మెటీరియల్‌ను టెన్త్ విద్యార్థులకు జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దోనిపాటి బాలమ్మ, పిఎంసి ఛైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మునిపల్లి, ఎన్.కొత్తపల్లి, భీమనపల్లి ఉన్నత పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రతి ఏటా జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవానికి మండల కేంద్రంలోని జూస్తి వారి కల్యాణ మండపం ఆవరణలో స్థానిక బిఎల్ఒలైన కార్యదర్శి కె.సంజీవరెడ్డి, విఆర్ఒలు వెంకట్, ప్రసాద్ ల ఆధ్వర్యంలో విద్యార్థి నులకు ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ